KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 152 | శుక్రవారం 02 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-




# మోడీకి లేఖ రాసే దమ్ముందా?

## కేంద్ర మంత్రులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్



2 లో

తెలంగాణ అభివృద్ధికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, రాష్ట్రంలో జరుగుతున్న కులగణనను తప్పుబట్టే బీజేపీ నేతల వ్యాఖ్యలు బాధ్యతాహీనంగా ఉన్నాయని విమర్శించారు.

# దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. తెలంగాణలో రేవంత్.

రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు..



2 లో

# కాంగ్రెస్ రేవంత్ డీఎన్ఏలో లేదు..

## బీజేపీ ఎంపీ లెక్ష్మణ్

కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి రాజకీయ పునాదులు కాంగ్రెస్ భావజాలంతో సంబంధం లేకుండా ఉన్నాయని విమర్శించారు



2 లో

# అవి కాంగ్రెస్ ఐటీ సెల్ వికృత చేష్టలు..

## చిల్లర వేషాలపై చట్టపరమైన చర్యలు




2 లో

### : మాజీ మంత్రి హరీష్ రావు

కాంగ్రెస్ ఐటీ సెల్ కు, కాంగ్రెస్ పార్టీ నేతలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓ పత్రికా క్లిప్‌లో హరీష్ రావు బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోవడం, కొత్త పార్టీ పెట్టడం, బీజేపీలో చేరడం ఏదో ఒకటి జరగడం తథ్యం అని వార్తను రాసి.. దానిని కాంగ్రెస్ ఐటీ సెల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీనిని కాంగ్రెస్ నేతలు షేర్ చేస్తూ.. హరీశ్ రావుకు ట్యాగ్ చేశారు. కాగా కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారంపై స్పందించిన హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఆ పార్టీ ఐటీ సెల్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయర ఎక్స్ ద్వారా స్పందిస్తూ..” పాలన చేతగాదు, సమాధానం చెప్పే దమ్ము లేదు, కానీ దుష్ప్రచారంలో నెంబర్ వన్ కాంగ్రెస్. తెలంగాణ కాంగ్రెస్ ఐటీ సెల్ ద్వారా చేస్తున్న ఇలాంటి వికృత చేష్టలు దివాలాకోరు, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోకపోతే, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తమని హెచ్చరిస్తున్నాం.” అని రాసుకొచ్చారు.

# కాంగ్రెస్ కు చెంపపెట్టులా దేశంలో కులగణన

## -ఎంపీ ఈటల రాజేందర్



2 లో

దేశంలో కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఓబీసీలకు గుర్తింపు కల్పించే కీలక అడుగు అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. బీజేపీ తీసుకున్న ఈ నిర్ణయం, అణగారిన వర్గాల ప్రయోజనాలను పరిరక్షించేందుకు నిజమైన సంకల్పానికి నిదర్శనమని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో పర్యటించిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. “ఆ పార్టీ ఎన్నో దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా ఓబీసీ కులగణన చేపట్టలేదు. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక మాత్రం కంటతడి కారుస్తోంది,” అని వ్యాఖ్యానించారు.



2 లో

# నేడే ఏపీలో ప్రధాని మోడీ పర్యటన..

భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రధాని తన పర్యటనలో భాగంగా నేడు రాజధానిలో రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# మరో అంతర్జాతీయ ఆహ్వానం.. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కేటీఆర్



2 లో

- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు ముఖ్య వక్తగా కేటీఆర్‌కు ఆహ్వానం
- భారత అభివృద్ధిపై అంతర్జాతీయ వేదికపై మాట్లాడనున్న కేటీఆర్
- తెలంగాణ అభివృద్ధి మోడల్‌పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనున్న కేటీఆర్
- 2025 ఆక్స్‌ఫర్డ్ ఫోరమ్‌కు భారత నుంచి ప్రత్యేక ఆహ్వానం పొందిన కేటీఆర్
- అత్యాధునిక సాంకేతికతలతో అభివృద్ధి - ఆక్స్‌ఫర్డ్ వేదికపై కేటీఆర్ ప్రవచనం

మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు.

“భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు” అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు.

వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు.

# కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు

## ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి- సీఎం రేవంత్ రెడ్డి



2 లో

ఆర్టీసీ కార్మికులు సమ్మె మార్గాన్ని పక్కన పెట్టాలని, సంస్థ మేలుకోసమే కలిసికట్టుగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన కార్మిక దినోత్సవ సభలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆర్టీసీ సంస్థకు తాము అధికారంలోకి వచ్చాకే కొంత ఊపొచ్చిందని, లాభాల దిశగా కదులుతోందని తెలిపారు. ఇలాంటి సమయంలో రాజకీయ ప్రేరణతో జరిగే సమ్మెలు సంస్థను సంక్షోభంలోకి నెట్టేస్తాయని ఆయన హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించాలన్నారు.

“ఆర్థిక పరిస్థితి నిలకడగా లేనప్పటికీ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన విధానం,” అని రేవంత్ స్పష్టంగా చెప్పారు.

సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ శాఖ కార్మికులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కారుణ్య నియామకాలను సులభతరం చేసినట్లు తెలిపారు.

గత ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబడుతూ, “మృత కార్మికుల కుటుంబాలను పట్టించుకోకపోవడం అమానుషం,” అని విమర్శించారు.

తమ ప్రభుత్వమే తొలిసారిగా ఔట్‌సోర్స్ సింగరేణి సిబ్బందికి బోనస్ ఇచ్చిందని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను స్వదేశానికి రప్పించడంలో కూడా తమ ప్రభుత్వం ముందంజ వేసిందని తెలిపారు.


### కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు

కపట నాటక సూత్రధారి మళ్లీ ప్రజలను మోసం చేయడానికి రంగంలోకి దిగారని సీఎం తీవ్రంగా వ్యాఖ్యానించారు. “పిల్లి శాపనార్థాలతో ఉట్టి తెగిపడదు,” అంటూ కేసీఆర్ వ్యాఖ్యలను తృణీకరించారు. గతంలో కేసీఆర్ చేసిన దోపిడీ, ప్రజలను అప్పుల ఊబిలో నెట్టడం ఇప్పటికీ గుర్తుండే విషయమని అన్నారు.

# నేటి మాట

ప్రశ్నించనిదే సమాధానం దొరకదు

ప్రయత్నించనిదే విజయం దక్కదు



- అబ్రహం లింకన్

# రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తాం.. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి!

- నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తాం
- యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి
- రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే ఆలోచన



2 లో

# బంగ్లా సరిహద్దుల్లో పాక్ ఐఎస్ఐ కలకలం..!

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లా సరిహద్దుల్లో కలకలం మొదలైంది. ఇటీవల కాలంలో మహమ్మద్ యూనస్ అధికారంలోకి వచ్చాక.. ఢాకా-ఇస్లామాబాద్‌ల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయి. దీంతో పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, మిలిటరీ అధికారులు బంగ్లాదేశ్‌లోని భారత్ సరిహద్దుల వైపునకు రావడం పెరిగింది. ఆ దేశంలోని ర్యాడికల్ గ్రూప్స్‌తో కూడా పాక్ సంబంధాలు పెట్టుకొంటోంది.



2 లో

# మరో అంతర్జాతీయ ఆహ్వానం.. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కేటీఆర్

మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. "భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు" అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు.

వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## కాంగ్రెస్ రేవంత్ డీఎన్ఏలో లేదు.. బీజేపీ ఎంపీ లక్ష్మణ్

కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి రాజకీయ పునాదులు కాంగ్రెస్ భావజాలంతో సంబంధం లేకుండా ఉన్నాయని విమర్శించారు. ఆయన డీఎన్ఏలో కాంగ్రెస్ విలువలు లేదని వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీతో పాటు రేవంత్ రెడ్డి ఓబీసీల పట్ల నకిలీ హితబోధ చేస్తూ, వాస్తవానికి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు మొసలి కన్నీరు కారిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఓట్ల కోసం రాజకీయ సర్వేలు చేపట్టినట్లు ఆయన మండిపడ్డారు. "సర్వే నిజమైనదైతే, దాని వివరాలను ప్రజల ముందు ఎందుకు ఉంచలేదు?" అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే కులగణన పూర్తిగా శాస్త్రీయమైన పద్ధతిలో జరుగుతుందని, దీనివల్ల సామాజికంగా వెనుకబడిన వర్గాలకు మరింత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ చర్య వల్ల బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి దారితీయనున్నదని అన్నారు.

2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలతో సర్వే చేయించి దాని వివరాలు వెల్లడించకపోవడాన్ని కూడా లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు. "ఆ సమయంలో సర్వే పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆరోపించారు. కేంద్రం చేపట్టబోయే కులగణన తటస్థంగా, బాధ్యతాయుతంగా జరుగుతుందని స్పష్టం చేశారు. దీనివల్ల దేశవ్యాప్తంగా సామాజిక సమానత్వానికి మరింత బలమిస్తున్నదని అన్నారు. ప్రధాని మోదీ తీసుకుంటున్న ఈ విధాన నిర్ణయాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 'ఆపరేషన్ కగార్' పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

తెలంగాణ–ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. 'ఆపరేషన్ కగార్'పై కేంద్ర ప్రభుత్వం తన పట్టును కొనసాగిస్తూ, 20వేల మంది భద్రతా సిబ్బందితో కర్రిగుట్టల్లో మావోయిస్టు అగ్రనేతలు, దళ సభ్యులను పట్టుకునేందుకు గట్టి పోరాటం చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా, సీఆర్‌పీఎఫ్ దళాలు బుధవారం కర్రిగుట్టపై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ చర్య చర్చనీయాంశంగా మారింది. అయితే, అక్కడ పర్మినెంట్ బేస్ క్యాంపుల ఏర్పాటు కోసం భద్రతా దళాలు సన్నాహాలు ప్రారంభించారు. ప్రస్తుతం, కర్రిగుట్ట పరిధిలోని దోబికొండ, నీలం సరాయి గుట్టలు పూర్తిగా భద్రతా దళాల ఆధీనంలోకి వచ్చాయని అధికారులు తెలిపారు.

ఇలాంటి సమయంలో, కూంబింగ్ ఆపరేషన్లు కారణంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ మంత్రి సీతక్క ఈ అంశంపై స్పందించారు. కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' విషయంలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు. కర్రిగుట్టలో కేంద్ర బలగాల ఆంక్షలతో అక్కడి ఆదివాసీల జీవితం ప్రశ్నార్థకమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజలు తమ జీవనాధారాన్ని కోల్పోతుండగా, వారి కుటుంబాలు అస్తవ్యస్త పరిస్థితుల్లో చిక్కుకున్నాయని ఫైర్ అయ్యారు. అలాగే, రాత్రింబవళ్లు కాల్పులు గిరిజనులను భయభ్రాంతులకు లోనుచేస్తున్నాయని, ఈ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని మంత్రి సీతక్క కోరారు. మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీల జీవనాధారానికి అడ్డంకి లేకుండా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి - సీఎం రేవంత్ రెడ్డి

ఆర్టీసీ కార్మికులు సమ్మె మార్గాన్ని పక్కన పెట్టాలని, సంస్థ మేలుకోసమే కలిసికట్టుగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన కార్మిక దినోత్సవ సభలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆర్టీసీ సంస్థకు తాము అధికారంలోకి వచ్చాకే కొంత ఊపొచ్చిందని, లాభాల దిశగా కదులుతోందని తెలిపారు. ఇలాంటి సమయంలో రాజకీయ ప్రేరణతో జరిగే సమ్మెలు సంస్థను సంక్షోభంలోకి నెట్టేస్తాయని ఆయన హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించాలన్నారు.

"ఆర్థిక పరిస్థితి నిలకడగా లేనప్పటికీ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన విధానం," అని రేవంత్ స్పష్టంగా చెప్పారు. సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ శాఖ కార్మికులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కారుణ్య నియామకాలను సులభతరం చేసినట్లు తెలిపారు.

గత ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబడుతూ, "మృత కార్మికుల కుటుంబాలను పట్టించుకోకపోవడం అమానుషం," అని విమర్శించారు. తమ ప్రభుత్వమే తొలిసారిగా ఔట్‌సోర్స్ సింగరేణి సిబ్బందికి బోనస్ ఇచ్చిందని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను స్వదేశానికి రప్పించడంలో కూడా తమ ప్రభుత్వం ముందంజ వేసిందని తెలిపారు.

కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు

కపట నాటక సూత్రధారి మళ్లీ ప్రజలను మోసం చేయడానికి రంగంలోకి దిగారని సీఎం తీవ్రంగా వ్యాఖ్యానించారు. "పిల్లి శాపనార్థాలతో ఉట్టి తెగిపడదు," అంటూ కేసీఆర్ వ్యాఖ్యలను తృణీకరించారు. గతంలో కేసీఆర్ చేసిన దోపిడీ, ప్రజలను అప్పుల ఊబిలో నెట్టడం ఇప్పటికీ గుర్తుండే విషయమని అన్నారు.

"కేసీఆర్ రూ. 8.15 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు వడ్డీలు చెల్లించేందుకు మేము మరో రూ. 1.58 లక్షల అప్పు తీసుకోవాల్సి వచ్చింది," అని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని, దేశంలో ఇదే ఒకే ఒక రాష్ట్రమని గర్వంగా చెప్పారు.

కులగణన తెలంగాణ నుంచి దేశానికి ఆదర్శం

రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ మాదిరిగానే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహిస్తామని కేంద్రం ప్రకటించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

## కాంగ్రెస్ కు చెంపపెట్టులా దేశంలో కులగణన -ఎంపీ ఈటల రాజేందర్

దేశంలో కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఓబీసీలకు గుర్తింపు కల్పించే కీలక అడుగు అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. బీజేపీ తీసుకున్న ఈ నిర్ణయం, అణగారిన వర్గాల ప్రయోజనాలను పరిరక్షించేందుకు నిజమైన సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో పర్యటించిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. "ఆ పార్టీ ఎన్నో దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా ఓబీసీ కులగణన చేపట్టలేదు. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక మాత్రం కంటతడి కారుస్తోంది," అని వ్యాఖ్యానించారు.

కేంద్ర కేబినెట్ తీసుకున్న కులగణన నిర్ణయాన్ని ఆయన స్వాగతిస్తూ, ఇది రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో ఓబీసీలకు అవకాశాలను మరింతగా విస్తరించనున్నదని చెప్పారు. ఈ చర్య ఓబీసీల సామాజిక స్థితిగతులను మెరుగుపరచడంలో కీలక భూమిక పోషించనుందని ఆయన అభిప్రాయపడ్డారు.

బీజేపీనే అణగారిన వర్గాలకు నిజమైన అండగా నిలుస్తోందని ఈటల పేర్కొన్నారు. ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధానిగా, దళిత వ్యక్తిని మరియు ఆదివాసీ మహిళను రాష్ట్రపతులుగా ఎన్నుకోవడంలో బీజేపీదే కీలక పాత్ర అని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో 60 శాతం స్థానాలు ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు ఇచ్చిన బీజేపీ, వర్గీయ సమతుల్యతకు పెద్దపీట వేసిందని ఆయన స్పష్టం చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య సామాజిక న్యాయం మరియు సమానత్వానికి పెద్ద అడుగుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. తెలంగాణలో రేవంత్.

రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు.

అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కుల గణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడు? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు.

ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలి..


కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## నేడే ఏపీలో ప్రధాని మోడీ పర్యటన..

భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రధాని తన పర్యటనలో భాగంగా నేడు రాజధానిలో రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో రాష్ట్ర హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల తో పాటు.. న్యాయమూర్తుల నివాస సముదాయాలకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల గృహ సముదాయాలకు.. DRDO, DPIIT, NHAI, రైల్వే లకు సంబంధించిన.. రూ.8 వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారు. వీటితో పాటుగా.. నాగాయలంకలో రూ.1,500 కోట్లతో నిర్మించనున్న..మిసైల్ టెస్ట్ రేంజ్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు రక్షణ శాఖ అధికారులు పాల్గొంటారు.

వీటితో పాటుగా విశాఖలో యూనిటీ మాల్‌కు శంకుస్థాపన, రూ.293 కోట్లతో గుంతకల్లు రైల్వే ప్రాజెక్ట్‌తో పాటుగా.. నేషనల్‌హైవే ప్రాజెక్టులకు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల పనులకు భారత ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లోని ఎన్డీయే ప్రభుత్వం లోని కీలక మంత్రులు, నేతలు పాల్గొంటారు. అయితే ప్రధాని మోడీ రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మీటింగ్ కోసం బీజేపీ నేతలు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. వేదికపై ప్రధాని మోడీతో పాటు కేవలం 14 మంది మాత్రమే కూర్చునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ప్రధాని పర్యటన కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు, పలు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

# బంగ్లా సరిహద్దుల్లో పాక్ ఐఎస్ఐ కలకలం..!



పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లా సరిహద్దుల్లో కలకలం మొదలైంది. ఇటీవల కాలంలో మహమ్మద్ యూనస్ అధికారంలోకి వచ్చాక.. ఢాకా–ఇస్లామాబాద్‌ల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయి. దీంతో పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, మిలిటరీ అధికారులు బంగ్లాదేశ్‌లోని భారత్ సరిహద్దుల వైపునకు రావడం పెరిగింది. ఆ దేశంలోని ర్యాడికల్ గ్రూప్స్‌తో కూడా పాక్ సంబంధాలు పెట్టుకొంటోంది.

ఈ నేపథ్యంలో బంగ్లా–భారత ర్యాడికల్ గ్రూపులను పాకిస్థాన్ వాడుకొనే అవకాశాలున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో భద్రతా ఏజెన్సీలు బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లోని పోస్టులపై దృష్టిపెట్టాయి.

పాకిస్థాన్ ఐఎస్‌పీఆర్ ఖతా బంద్..!

పాక్ సైన్యానికి చెందిన ఐఎస్‌పీఆర్ దాని అనుబంధ సామాజిక మాధ్యమాలను భారత్‌లో నిలిపివేయాలని ప్రభుత్వం పలు సోషల్ మీడియా వేదికలను కోరింది. వీటిల్లో యూట్యూబ్ కూడా ఉంది. సోమవారం భారత్ 16 యూట్యూబ్ ఛానల్స్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను నిలిపివేయించిన విషయం తెలిసిందే. అదేపనిగా తప్పుడు ప్రచారాలు చేయకుండా ఈ నిర్ణయం తీసుకొంది.

## రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తాం.. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి!

రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తాం అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు.

'అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుంది. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటుంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నాం. విద్యాసంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం. పారిశ్రామిక రంగంలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమల్లో ఉత్పత్తుల మార్కెటింగ్ కు కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే. పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలను ఎవరూ బెదిరించకుండా చూసుకోవాలి. ఒక్కో పార్కుకు రూ.10–15 కోట్ల మేర నిధులు ఇస్తాం. వీటితో పాటు ఐదు నుంచి పది ఎకరాలలో నానో పార్కులను కూడా ఏర్పాటు చేస్తాం. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా మారవచ్చు, అదే మా లక్ష్యం' అని సీఎం అన్నారు.

'మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలి. మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. రాష్ట్ర రాజధాని ఏదంటే ప్రజలు మా అమరావతి అనే చెప్పుకోవాలి. రామయ్య పట్నం పోర్ట్ వద్ద పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దగదర్తిలో విమానాశ్రయ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుస్తాం. ఇలా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే నా ఆలోచన. ఆత్మకూరు నియోజకవర్గామికి సోమశిల నీటిని ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేసింది. అందువల్లే నెల్లూరులో పది స్థానాల్లోనూ టీడీపీని గెలిపించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆత్మకూరులో పెడతాం. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి, పేదల జీవితాల్లో మార్పు రావాలి. పెన్షన్లను కూడా పెంచాం, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను కూడా పెంచిన పార్టీ టీడీపీనే. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వనన్ని పింఛన్లను మన రాష్ట్రం ఇస్తోంది' అని సీఎం చెప్పుకొచ్చారు.

## మోడీకి లేఖ రాసే దమ్ముందా?

### కేంద్ర మంత్రులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

తెలంగాణ అభివృద్ధికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, రాష్ట్రంలో జరుగుతున్న కులగణనను తప్పుబట్టే బీజేపీ నేతల వ్యాఖ్యలు బాధ్యతాహీనంగా ఉన్నాయని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలు బీఆర్ఎస్‌తో ఉన్న పాత అనుబంధాన్ని వెల్లడిస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టిందని, దీనికి శాసనసభలో ఉన్న అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని ఆయన గుర్తుచేశారు.

బీసీలకు న్యాయం చేయాలంటే పార్లమెంట్‌లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత ఇవ్వాలని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించే విధంగా కేంద్రం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీకి లేఖ రాసే ధైర్యం కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఉందా? అంటూ సవాల్ విసిరారు.

బీసీ హక్కుల విషయంలో బీజేపీ కూటమికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని నిర్ణయించడాన్ని తెలంగాణలో ప్రారంభమైన ఉద్యమం ఫలితంగా పేర్కొన్నారు.

తెలంగాణ దేశంలో తొలి రాష్ట్రంగా చారిత్రాత్మకంగా కులగణనను ప్రారంభించి, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

## మేడే స్ఫూర్తితో తెలంగాణలో అసమానతలు తొలగిపోయేలా కృషి చేయాలి-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

భౌగోళిక తెలంగాణ తెచ్చుకున్నప్పటకీ.. సామాజిక తెలంగాణ సాధించలేకపోయామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మేడే సందర్భంగా కార్మికులకు కవిత శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తెలంగాణ భవన్‌లో కవిత మీడియాతో మాట్లాడారు. సామాజిక తెలంగాణ దిశగా భవిష్యత్తు అడుగులుండాలని చెప్పారు. మేడే స్ఫూర్తితో తెలంగాణలో అసమానతలు తొలగిపోవటానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు.



రంగారెడ్డి జిల్లాలో తలసరి ఆదాయం రూ. 8లక్షలు ఉంటే.. వికారాబాద్‌లో లక్ష 58వేలు మాత్రమేనని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. పది కిలోమీటర్ల దూరంలోనే ఇంత వ్యత్యాసం ఉండటం ప్రమాదకరమని అన్నారు. అసమానతలు తొలగిపోవడానికి మేడే స్ఫూర్తి కావాలని చెప్పారు. రైతుబంధు కింద ఎకరం ఉంటే రూ.10 వేలు.. పది ఎకరాలుంటే లక్ష రూపాయలు ఇచ్చామని.. కానీ భూమి లేని కార్మికులకు ఏమీ చేయలేకపోయామని తెలిపారు. భవిష్యత్తులో భూమి ఉన్నా.. లేకున్నా ఎలా ఆదుకోవాలనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన కార్మికుల సమ్మెకు జాగృతి మద్దతు ఇస్తోందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు

## మే డే అమరవీరుల పోరాట స్ఫూర్తితో నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

### - కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి




ఆలేరు ,01 మే (క్రాంతి న్యూస్ ): మే డే స్ఫూర్తితో నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే ) సందర్భంగా ఆలేరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో దుర్గమ్మ గుడి నుండి కాటమయ్య బస్తి వరకు భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా కమిటి సభ్యులు మొరిగాడి రమేష్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాల నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను అనిచి వేసే విధంగా 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్ లలో పొందుపరిచిందని విమర్శించారు.139 సంవత్సరాల క్రితం 8 గంటల పనికోసం పోరాడి అమరులైన చికాగో అమరవీరుల స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించడం కోసం కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాల్సిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా , కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

పట్టణంలో జరిగిన భారీ ర్యాలీలో అంగన్వాడి ఉద్యోగులు ,హమాలీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు ,కంపెనీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఇతర అనేక రంగాల కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, గీత సంఘం జిల్లా నాయకులు దూపటీ వెంకటేష్ ,సిఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు ,వడ్డేమాన్ బాలరాజు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్ తాళ్లపల్లి గణేష్ బొప్పిడి యాదగిరి చేన్న రాజేష్ అంగన్వాడి నాయకులు సాటిక అనురాధ పద్మ మోరీగాడి శారద రుద్రవేణి సరిత హమాలీ కార్మిక సంఘం నాయకులు అంగిరేకుల సత్యం గోపాల జగన్ పేర బోయిన కృష్ణ జోగు కుమార్ బుజ్జా ఐలయ్య గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు సిరబోయిన రాంనర్సయ్య తండా సుగుణ నర్సింగరావు మహేందర్ గౌతమి ఎక్స్లోజివ్ కార్మికులు దూడల శ్రీధర్ వీరేశం మిషన్ భగీరథ యూనియన్ నాయకులు సంపత్ , కుమార స్వామి , యాదయ్య , యువజన సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు చింతల నాగరాజు వడ్డేమాన్ విప్లవ్ మద్దెల కుమార్ చెక్క పరశురాములు గాడి పెల్లి ప్రశాంత్ ఎండి మతిన్ ఎండి అమీర్ బర్ల సిద్దులు మిట్ట శంకరయ్య యాసారపు ప్రసాద్ మొరిగాడి గాడి అశోక్ మొరిగాడి అంజయ్య కాలువ కాడి రాజు రాచర్ల సిద్ధులు మోరీగాడి రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మే డే వేడుకలు



.మోత్కూర్ ,01 మే (క్రాంతి న్యూస్ ): మే డే సందర్భంగా మోత్కూర్ పట్టణంలో సిపిఎం పార్టీ జెండా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి ఎగురవేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ చికాగో నగరంలో 139 సంవత్సరాల క్రితం కార్మికులు వారి హక్కుల కోసం పని గంటల కోసం పోరాడుతున్న క్రమంలో అప్పుడున్న ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరపడం వలన వేలాదిమంది కార్మికులు మరణించారు ఆ క్రమములో కార్మికుడు తన చొక్కాను ఎర్రటి రక్తములో ముంచి ఎగురవేసిన జెండాని నేడు మేడే అని అన్నారు

కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులను చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 చట్టాలు తీసుకొచ్చాయి అన్నారు. రైతందానికి కనీస మద్దతు ధర చట్టం తెస్తామని పార్లమెంట్లో హామీ ఇచ్చి మాట తప్పిందని అన్నారు విద్యుత్ సవరణలు బిల్లులు తీసుకొచ్చి కేంద్రం తన పెత్తనాన్ని కొనసాగిస్తుందని అన్నారు వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు తగ్గిస్తూ సర్వనాశనానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ నాయకులు కూరెళ్ళ నరసింహ కందుకూరి నరసింహ గుండు లక్ష్మి ఎస్ కే శీను శ్రీనివాసరెడ్డి శ్రీశైలం అంజమ్మ సావిత్రమ్మ తహార వెంకటరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో ఘనంగా మే డే ఉత్సవాలు



రాయపర్తి, 01 మే(క్రాంతి న్యూస్): ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొండూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు నేరెల్లి మహేష్ ఆధ్వర్యంలో గురువారం మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన జెండా గద్దె వద్ద వివిధ కార్మిక సంఘాలు సంఘటితముగా స్థానిక ఎస్సై కొంగ శ్రవణ్ కుమార్ చేత జెండా ఎగురవ వేయించి మే డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, ఆవుల కేశవరెడ్డి,పూస మధు, పులి సోమయ్య, పుల్ల ఎల్లాగౌడ్, దేవేందర్ రెడ్డి, ఉపేందర్ కార్మిక సంఘం నాయకులు. కార్యదర్శి నేరెల్లి రాములు,ఉపాధ్యకుడు చౌద సుధాకర్, కోశాధికారి పూస సత్తయ్య, ముఖ్య సలహాదారుడు కటారి ఏసుబాబు, బార్ల యాకయ్య, ల్యాదెళ్ళ దర్గా స్వామి. ల్యాదెళ్ళ కాశీవిశ్వనాథ్, ఒంగూరు దేవి,ల్యాదెళ్ళ అనిల్,నేరిల్లి సమ్మయ్య, Md యాకుబ్, రామారావు బాబు, Md అనీష్, నేరిల్లి బిక్షపతి, షేక్ మహమ్మద్, నందనబోయిన రవి Md అలిజన్, పూస రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించాలి

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి, 01 మే (క్రాంతి న్యూస్): కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎఫ్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మైలారం,రాయపర్తి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరువు పార్టీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కష్టాన్నే పెట్టుబడిగా పెట్టి, చెమట చుక్కని చిందించి నెత్తిరుని ధారపోసి ,తమ జీవితాలని త్యాగం చేసి భవిష్యత్ తరాలకు బాటలు వేసిన ప్రతి కార్మిక దేవుడికి కార్మిక దినోత్సవ (మేడే) కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుడు లేనిది ప్రభుత్వాలు లేవని సంఘటిత, అసంఘటిత కార్మికులకు పనికి తగ్గ వేతనాన్ని ఇస్తూ వారికి అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, SRR ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, స్థానిక నాయకులు కా, చిర్ర సూరి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బల్లెం యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ యూత్ నాయకులు ఎల్లస్వామి, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్, ఐత రవి, రాజేష్, ఎనగందుల యాదగిరి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్

### విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత.




ఖమ్మం, 01 మే (క్రాంతి న్యూస్): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు దిక్సూచి పాత్ర పోషించారని అన్నారు.పదవ తరగతి పరీక్షలలో మొత్తం 54 మంది హజరు కాగా 51 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించారని, ముగ్గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని మార్గనిర్దేశనం చేయడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు. ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని,నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ,వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ,సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు సాగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, 01 మే(క్రాంతి న్యూస్): మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన ఆశా వర్కర్ హిందూ నాగమణి శ్రీనివాస్ కుమార్తె యశస్వికా మణికంఠ చారి వివాహం నాంచారి మదూరు గ్రామంలోని రెడ్డి గార్డెన్ లో జరిగింది. తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వర్షపాక కుమారస్వామి కుమారుడు అనిల్ నిత్య వివాహం వర్ధన్నపేట మండలం రెడ్డిపాలెం ఫంక్షన్ హాల్లో జరిగింది ఈ వివాహాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ ఎంపీటీసీ అయిత రామచందర్, తాళ్ల పెల్లి సంతోష్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చందు రాము యాదవ్, ఎల్ల స్వామి, సాయి గౌడ్ ఉబ్బని సింహాద్రి పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ కి రాష్ట్రస్థాయి ఉషు పోటీలలో సిల్వర్ మెడల్.



ఖమ్మం, 01 మే (క్రాంతి న్యూస్): తెలంగాణ మూడవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్,ఉషూ పోటీలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఖమ్మం జిల్లా క్రీడాకారులు 21 మెడల్స్ ను రాష్ట్రస్థాయిలో సాధించడం జరిగిందని, ఖమ్మం జిల్లా ఉషు కోచ్ పరిపూర్ణ చారి తెలిపారు.అందులో భాగంగా కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ అండర్ 12 సబ్ జూనియర్ 52 కిలోల విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సిల్వర్ మెడలను సాధించడం జరిగింది.వేములకొండ అభిషేక్ గౌడ్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జాతీయ కోచ్ పి పరిపూర్ణ చారి దగ్గర శిక్షకుడిగా ఉన్నాడు.వేములకొండ అభిషేక్ గౌడ్ రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించినందుకు ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి టి.సునీల్ కుమార్ రెడ్డి,ఖమ్మం జిల్లా ఉషు కోచ్ పి.పరిపూర్ణాచారి, పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఏపీలో మరో కొత్త ఎయిర్‌పోర్టు..

## ఆ ప్రాంతంలోనే.. చంద్రబాబు కీలక ప్రకటన



క్రాంతి న్యూస్: ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏడు విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. వాటికి అదనంగా మరో ఏడు ఎయిర్‌పోర్టులు నిర్మించి ఏపీని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఆ క్రమంలోనే ఐదుచోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. ఈ ఐదు ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలన జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. నెల్లూరు జిల్లా దగదర్తిలో త్వరలోనే కొత్త ఎయిర్‌పోర్టు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

కార్మిక దినోత్సవం సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. ఆత్మకూరులో 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన చంద్రబాబు.. త్వరలోనే దగదర్తిలో విమానాశ్రయం ప్రారంభిస్తామని తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రామాయపట్నంలో 95 వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. అలాగే ఐదు వేల కోట్ల వ్యయంతో ఎల్జీ పరిశ్రమ కూడా రానున్నట్లు వివరించారు. దీని ద్వారా పదివేల ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు తెలిపారు. మరోవైపు కార్మికుల కోసం కర్నూలు, గుంటూరులో వందపడకల సామర్థ్యంతో ఆస్పత్రులు నిర్మిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. 175 నియోజకవర్గాల్లోనూ 175 ఎంఎస్ఎంఈ పార్కులను చేస్తామని ప్రకటించారు.

మరోవైపు నెల్లూరు నగరానికి సుమారు 25 కి.మీ. దూరంలో దగదర్తిలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందాయి. దగదర్తి విమానాశ్రయం కోసం 1,352 ఎకరాల భూమి అవసరం కాగా.. ఇప్పటివరకు సుమారు 1,100 ఎకరాలు సేకరించారు.మిగిలిన 252 ఎకరాలకు సంబంధించి భూ వివాదాల కారణంగా పరిహారం చెల్లింపులో జాప్యం జరుగుతోంది. 2020 నాటికి ఈ ఎయిర్‌పోర్టును పూర్తి చేయాలని భావించినప్పటికీ.. డీపీఆర్ తయారీ, భూసేకరణ వంటి కారణాలతో జాప్యం జరుగుతోంది. ప్రస్తుతం 2027 నాటికి దగదర్తి ఎయిర్‌పోర్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వంన నుంచి పూర్తి స్థాయి సహకారం అందుతున్న నేపథ్యంలో గడువులోగా విమానాశ్రయం పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# కూటమి నేతల మధ్య విభేదాలు..

## చెక్ పెట్టే పనిలో పెద్దలు!



క్రాంతి న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కూటమి నేతల మధ్య ఏర్పడిన విభేదాలకు చెక్ పెట్టే పనిలో ఇరు పార్టీల పెద్దలు రంగంలో దిగినట్టు తెలుస్తోంది. విజయవాడలో తాడేపల్లిగూడెంకు చెందిన టీడీపీ ఇంచార్జి వలవల బాబ్జి, జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌లతో సమన్వయ కమిటీ భేటీ నిర్వహించింది. ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలను పక్కన పెట్టి పనిచేయాలని పార్టీ పెద్దలు సూచించినట్లు సమాచారం.

తాడేపల్లిగూడెంలో జనసేన, టీడీపీ మధ్య విభేదాలేమీ లేవని.. ప్రజల సంక్షేమం కోసం టీడీపీ-జనసేన కలిసి పనిచేస్తాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. తనతో పాటు తిరిగే కొంతమంది టీడీపీ నేతలు తన చావు కోసం ఎదురుచూస్తున్నారు అంటూ తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ సమన్వయ భేటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో ఉన్న కొంతమంది నాయకులే తాను చనిపోవాలని కోరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చనిపోతే ఉప ఎన్నిక వస్తుందని, ఉప ఎన్నికలో గెలిచి ఎమ్మెల్యే కావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రధాని మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో తనకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని.. ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. ఎవరి త్యాగాల వల్ల తనకు ఎమ్మెల్యే సీటు రాలేదని, మూడు పార్టీలు కలిపి తనకు విజయాన్ని కట్టబెట్టాయన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానని బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు.

# వేయి కిలోల స్టీల్‌తో అమరావతి అక్షర రూపం..

## ఫైబర్‌గ్లాస్‌తో మోదీ విగ్రహం..

అమరావతి ,01 మే (క్రాంతి న్యూస్ ): అమరావతి పునఃప్రారంభం కార్యక్రమానికి అంతా సిద్ధమైంది. మే రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి పునరుజ్జీవాన్ని ప్రతిబింబించేలా భారీ అక్షర రూపం, విగ్రహాలు సిద్ధమయ్యాయి. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ వద్ద వీటిని ప్రదర్శించనున్నారు. అమరావతి అక్షర రూపాన్ని, ఇతర విగ్రహాలను తెనాలికి చెందిన కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర అనే శిల్పులు రూపొందించారు. ఓ వైపు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్లు, మరో వైపు గౌతమ బుద్ధుడు, మేక్ ఇన్ ఇండియా సింహం విగ్రహాలతో పాటుగా, ఎన్టీఆర్ విగ్రహాలను ఉంచారు.

ఈ కళాఖండం తయారీ కోసం ఇనుప స్క్రాప్, స్టెయిన్‌లెస్ స్టీల్, ఫైబర్‌గ్లాస్ ఉపయోగించారు. ఈ చిహ్నం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వం , రాజకీయ ప్రయాణాన్ని తెలియజేస్తుందని శిల్పులు చెప్తున్నారు. కాటూరి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన తనయుడు రవిచంద్ర ఈ విగ్రహం తయారీలో పాలుపంచుకున్నారు. గౌతమ బుద్ధుడి విగ్రహంతో పాటుగా, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాల కోసం 1.5 టన్నుల ఇనుప స్క్రాప్ ఉపయోగించారు. అలాగే అమరావతి అక్షరాల కోసం 1,000 కిలోలు , 'మేక్ ఇన్ ఇండియా' సింహానికి 100 కిలోల స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపయోగించినట్లు శిల్పులు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విగ్రహం కోసం ఫైబర్ గ్లాస్ ఉపయోగించినట్లు వివరించారు. కాటూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 30 మంది శిల్పులు 20 రోజుల పాటు శ్రమించి దీనిని తయారు చేశారు.




అమరావతిలో ప్రధాని పర్యటన

మరోవైపు అమరావతిలో ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రులు తెలిపారు. అమరావతి ప్రారంభోత్సవం ఏర్పాట్లను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడిన మంత్రులు.. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి చేరుకుంటారని తెలిపారు. మరోవైపు అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తి అయ్యింది. పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రధాని మోదీ సభకు ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మంది వరకూ వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఏపీలో వారందరికీ రూ.2 లక్షల జీవిత బీమా.. ఎస్బీఐతో ప్రభుత్వం ఒప్పందం..



క్రాంతి న్యూస్ : ఉపాధి హామీ కూలీలకు ఏపీ ప్రభుత్వం ఊరట నిచ్చే నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. వీరికి ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఉపాధి హామీ కూలీలను ఇకపై ఉపాధి హామీ శ్రామికులుగా పిలవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. పని ప్రదేశంలో వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా అందించనున్నట్లు తెలిపారు. అలాగే పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే వారికి అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎస్‌బీఐతో ఏపీ పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు.

కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పవన్ కళ్యాణ్.. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి కష్టాలను, బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని పవన్ అన్నారు. ఉపాధి హామీ పథకం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 75 లక్షల 23 వేల మంది సొంతూర్లలోనే ఉపాధి పొందుతున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదని.. అందుకే ఇకపై ఉపాధి హామీ కూలీలని కాకుండా ఉపాధి హామీ శ్రామికులుగా పిలుద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇకపై ప్రభుత్వం, అధికారులే కాకుండా మీడియా కూడా ఉపాధి కూలీలని కాకుండా ఉపాధి శ్రామికులుగా పిలవాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పవన్ కళ్యాణ్.. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి కష్టాలను, బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని పవన్ అన్నారు. ఉపాధి హామీ పథకం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 75 లక్షల 23 వేల మంది సొంతూర్లలోనే ఉపాధి పొందుతున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదని.. అందుకే ఇకపై ఉపాధి హామీ కూలీలని కాకుండా ఉపాధి హామీ శ్రామికులుగా పిలుద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇకపై ప్రభుత్వం, అధికారులే కాకుండా మీడియా కూడా ఉపాధి కూలీలని కాకుండా ఉపాధి శ్రామికులుగా పిలవాలని విజ్ఞప్తి చేశారు.

మరోవైపు ఎండ తీవ్రత కారణంగా చాలా మంది ఉపాధి శ్రామికులు ఇబ్బందులు పడుతున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉపాధి శ్రామికులు ఉదయం 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు తర్వాత చేసేలా చూడాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేసే ప్రాంతాల్లో నీడ కోసం చిన్న పాకలు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి శ్రామికుల ప్రమాద బీమా కోసం స్టేట్ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు.

కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మేడే వేడుకలు నిర్వహించారు.

# ప్రమాద స్థలిని పరిశీలించిన బొత్స బృందం



క్రాంతి న్యూస్ :విశాఖలోని సింహాచలం అప్పన్న సన్నిధిలో జరిగిన ప్రమాద స్థలిని వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ బృందం పరిశీలించింది. బొత్స వెంట మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పలువురు వైసీపీ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు ప్రభుత్వం నియమించిన దర్యాప్తు కమిటీ బృందం కూడా సంఘటనాస్థలిని పరిశీలించింది. అధికారులు నుంచి వివరాలు రాబట్టింది.

బుధవారం గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. నలుగురు గాయపడ్డారు. అయితే గోడ ఇటీవలే నిర్మించారు. అయితే గోడ విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదు. హడావుడిగా గోడ నిర్మించినట్లుగా తెలుస్తోంది. పిల్లర్లు లేకుండానే గోడ నిర్మించినట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారీ వర్షానికి గోడ కూలిపోయినట్లుగా సమాచారం. ఆలయ అధికారుల నిర్లక్ష్యంగానే ఇదంతా జరిగినట్లుగా భావిస్తున్నారు.

ఇక మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25లక్షలు, పీఎం నిధి నుంచి రూ.2లక్షల సాయం ప్రకటించారు. అయితే రూ.కోటి నష్టపరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఇక ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరిగిందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపించారు.

# ఏపీలో కొత్తగా మరో రెండు రైల్వే లైన్లు..

## ఈ రూట్‌లోనే, కేంద్రానికి ప్రతిపాదనలు



క్రాంతి న్యూస్ :ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో రెండు రైల్వే లైన్‌లకు సంబంధించి ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి.. ఈ మేరకు ఏపీ మంత్రి కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. రాష్ట్రంలో కృష్ణపట్నం, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు సమీప స్టేషన్లతో రైల్వే అనుసంధానం చేయాలని ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రిక్వెస్ట్ చేశారు. కృష్ణపట్నం, ఓర్వకల్లు పార్క్‌లను మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులుగా తీర్చిదిద్దేందకు ఉపయోగంగా ఉంటుందన్నారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి భరత్ ఈ కొత్త రైల్వే లైన్ల విస్తరణ ప్రతిపాదనలపై చర్చించారు.

'హైదరాబాద్-బెంగళూరు (హెచ్‌బీఐసీ) పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఓర్వకల్లు, చెన్నై-బెంగళూరు (సీబీఐసీ) పరిధిలోని కృష్ణపట్నం నోడ్‌లకు రైల్వే సౌకర్యాల వల్ల ఎన్నో లాభాలున్నాయి. దూపాడు రైల్వేస్టేషన్ నుంచి బేతంచర్ల వరకు కొత్త లైన్ వేసి ఓర్వకల్లు నోడ్ వరకు రైల్వే సైడింగ్ ఏర్పాటు చేయాలి. కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ కోసం 12 కి.మీ.లు అభివృద్ధి చేయాలి' ఏపీ మంత్రి భరత్ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.

రాష్ట్రంలో కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సాయం అందిస్తోంది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రోగ్రామ్ కింద మొదటి దశలో రూ.3,035.63 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మొత్తంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా రూ.1,092 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ మేరకు నిక్‌డిక్ట్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టుల కోసం మాస్టర్ ప్లాన్‌లు, ఫీజబిలిటీ రిపోర్టులు తయారు చేయడానికి ఏపీఐఐసీ టెండర్లు పిలవనుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అత్యాధునిక నగరాలు, పరిశ్రమలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల అమలు కోసం నిక్‌డిక్ట్, ఏపీఐఐసీ కలిసి ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అనే సంస్థను ఏర్పాటు చేశాయి. ప్రస్తుతం డిజైన్లు, నిర్మాణం, పరీక్షలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలిచేందుకు ఏపీఐఐసీ సిద్ధమవుతోంది.

హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక నడవ (%ఎదీ×జ%) ప్రాజెక్టులో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 2,624.64 ఎకరాల్లో భారీ పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్రం అంగీకరించింది. దీని కోసం రూ.1,771.19 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేటాయించిన భూముల ధరలతో కలిపి మొదటి దశలో రూ.2,786.10 కోట్లతో పనులు చేపట్టాలని అధికారులు ప్రతిపాదించారు. భూముల ధర రూ.1,071 కోట్లు కాగా, మిగిలిన రూ.700 కోట్లను ఏపీఐఐసీ అప్పుగా తీసుకుని పెట్టుబడి పెట్టనుంది. విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవ (%ఎజ×జ%) పరిధిలోని కడప జిల్లా కొప్పర్తిలో 2,596 ఎకరాల్లో భారీ పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో మౌలిక సదుపాయాల కోసం రూ.1,264.44 కోట్లు ఖర్చు చేస్తారు. ఈ పార్కు కోసం కేటాయించిన భూములతో కలిపి రూ.2,136.51 కోట్లతో ప్రాజెక్టును అధికారులు రూపొందించారు. భూముల ధర రూ.872 కోట్లు కాగా, మిగిలిన రూ.392 కోట్లను ఏపీఐఐసీ అప్పుగా తీసుకుని పెట్టుబడి కింద పెట్టనుంది. కొప్పర్తిలో దాదాపు 5,760 ఎకరాల్లో పారిశ్రామిక పార్కును అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. %ఎజ×జ%లో అభివృద్ధి చేసే ప్రాంతం పోను మిగిలిన 3,164 ఎకరాల్లో పార్కు అభివృద్ధికి అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది.

# కార్మికుల హక్కుల కోసం పోరాడుతాను

### -బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ 01మే (క్రాంతి న్యూస్ ):హనుమకొండ లష్కర్ బజార్ వద్ద హమాలీలు, ప్లంబింగ్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగరవేశారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడుతాను కార్మిక శాఖపరిధిలో 4వేలఇన్సూరెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అధికారులు స్పందించాలి పని ప్రదేశాల్లో కార్మికులకు కావాల్సిన వసతులను యాజమాన్యాలు కల్పించాలి, వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ఈ మే నెల మొత్తం కార్మికుల కోసం కార్మిక మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది ఎందరో కార్మిక సోదరులు పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితంగా కార్మికులకు కొన్ని హక్కులు సిద్ధించాయి. వాటిని ఆహక్కులను కాపాడుకుంటూ ఇంకా న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం పోరాడుదాం కార్మికుల పక్షపాతి కార్మికుల కోసం నిరంతరంపని చేస్తాను.నా కోరికల్లా కార్మికుల పిల్లలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలి. కార్మికుల పిల్లలు కార్మికులు కాకూడద ,కార్మికుల పిల్లల చదువులకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, నాయకులు గొర్రె విజయ్ కుమార్, నన్నెబోయిన రవి, మ్యాదరబోయిన రమేష్, రవి, కృష్ణయ్య, నయీమొద్దీన్, ఎన్ఐటీ హరి,చాగంటి రమేష్, ఎంజాల మల్లేశం, నాయిని రవి, కొలిపాక లింగయ్య, గంధ్రతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## -కుల గణనకు తెలంగాణయే మోడల్

### మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్



చిరుమామిడి 1మే (క్రాంతి న్యూస్ ): జనాభా లెక్కల్లో కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర కెబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ స్వాగతిస్తున్నామన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రములో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో ఆయన మాట్లాడుతూ దేశంలో కుల జనాభా తెలుసుకునేందుకు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల్లో కుల గణన ప్రధానాంశంగా ప్రచారం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాయన్నారు బీసీ సంఘాలు కేంద్రం కుల గణన చేపట్టెందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం బీసీ సంఘాల ఆధ్వర్యములో గత మాసములో జంతర్ మంతర్ లో జరిగిన అఖిల పక్ష మహా ధర్నాతో పాటు అనేక పోరాటలతో కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి మేరకు ఎట్టకేలకు కుల గణన చేపట్టడం హర్షనీయమని ఆయన అన్నారు ఇది కాంగ్రెస్ పార్టీతో పాటు బీసీ సంఘాల పోరాట ఫలితమన్నారు దేశములోని ఓబీసీలు బీసీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం కావడం విద్యా ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు ఇడబ్ల్యూఎస్ కు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేసిందన్నారు అలాగే సుప్రీం కోర్టు యాభై శాతం రిజర్వేషన్ మించకూడదనే నిబంధనను పార్లమెంట్ తీర్మానముతో సడలించాలన్నారు కుల గణనకి నిర్దిష్ట కాల పరిమితి నిర్ణయించాలని గణన నిర్వహణకు తగిన బడ్జెట్ కేటాయించాలని సత్వరమే కులగణన ప్రక్రియ పూర్తయ్యేందుకు చిత్తశుద్ధితో తగిన కార్యాచరణ తీసుకోవాలన్నారు ఈ పత్రిక సమావేశములో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రెసిడెంట్ శ్రీరామోజు రాజకుమార్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ బీసీ సంఘ నాయకులు పెసరు శ్రీనివాస్ పోతర్ల శివాంజనేయులు చౌదరి రాజేశం తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను కాలరేస్తున్న బిజెపి ప్రభుత్వంపై మేడే అమరుల స్ఫూర్తితో పోరాటం చేయాలి

### సిపిఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్



నర్సంపేట, 01 మే (క్రాంతి న్యూస్ ): న్యూ శాయంపేట్:-మేడే ను పురస్కరించుకొని 31డివిజన్ సిపిఎం పార్టీ సూర్జిత్ నగర్ శాఖ కమిటీ ఆధ్వర్యంలో సూర్జిత్ నగర్లో సిపిఎం జిల్లా నాయకులు యు నాగేశ్వరరావు ఎర్ర జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని అన్నారు ఆనాడు అమెరికా దేశంలో చికాగో పట్టణం హే మార్కెట్లో వేలాదిమంది కార్మికులు రోజుకు 16,18 పని గంటలు వద్దని పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ఆనాడు ఉన్న పాశవిక ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుందని అన్నారు ఆ కార్మికుల రక్తం నుంచి వచ్చిన జెండేనే ఈ ఎర్రజెండా అని అన్నారు అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18 గంటల పని వేళలు మార్చాలని నిరసనలు చేపట్టిన పోరాట ఫలితంగా 8 గంటల పని వేళలు వచ్చాయని గుర్తు చేశారు కానీ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోర్టు చట్టాలను తెచ్చి రోజుకు 12 గంటల పని వేళలు తీసుకువచ్చే విధంగా చట్టాలు చేశారని కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కాల రాస్తున్నాయని కనీస వేతనం అమలు చేయట్లేదన్నారు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తున్నాయని కార్పొరేట్ శక్తులకు రాయితీలుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు కార్మికులను కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తున్నారన్నారు కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని మే 20 తేదిన 11,భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చాయని అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొని మద్దతు తెలుపాలని కోరారు కార్మిక,కర్షక ఐక్యతతోనే ఈ దేశంలో సమసమాజ నిర్మాణం జరుగుతుందని అందుకోసం ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ ధర్నా ప్రభాకర్ వంగ సదానంద గజవెల్లి మౌళి పెండ్యాల లక్ష్మణ్ మయూరి రాధిక వనమాల కేతమ్మ జమున షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై

## చికాగో అమర వీరుల స్ఫూర్తితో పోరాడాలి-

## సిఐటియు మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్



కుత్బుల్లాపూర్, 01 మే (క్రాంతి న్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ మార్కెట్ ఆటో డ్రైవర్స్ యూనియన్ స్టాండ్ దగ్గర జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం దీపక్ నైట్రేట్ దగ్గర సెంట్రింగ్ భవన నిర్మాణ కార్మికుల అడ్డాల దగ్గర జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ దగ్గర శ్రీరామ్నగర్ సెంట్రింగ్ యూనియన్ అడ్డా దగ్గర షాపూర్ నగర్ రైతు బజార్ హమాలీ యూనియన్ అడ్డా దగ్గర జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్లోడింగ్ హమాలీ యూనియన్ అడ్డా దగ్గర సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఈ దేవదానం, మండల నాయకులు పసుల అంజయ్య కరుణాకర్, రావుల స్వాతి, జి వెంకన్న, వెంకయ్య, మధు, ఖలీల్, తదితరులు పాల్గొని జండావిష్కరణలు చేయడం జరిగింది అనంతరం షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో జరిగిన మేడే బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని అన్నారు అమెరికా లో చికాగో నగరం హే మార్కెట్లో వేలాదిమంది కార్మికులు రోజుకు 16 గంటల, నుండి18 గంటల డ్యూటీలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన నిర్వహిస్తుంటే ఆనాడు ఉన్న బ్రిటిష్ ప్రభుత్వం యజమానులు కలిసి కార్మికుల ఆందోళన పై పోలీసులచే విచక్షణారహితంగా కాల్పులు జరిపి వందలాదిమంది కార్మికుల ప్రాణాలను బలి తీసుకోవడం జరిగింది చికాగో అమరవీరుల స్ఫూర్తితో అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18 గంటల పని వేళలు మార్చాలని నిరసనలు చేపట్టిన పోరాట ఫలితంగా 8 గంటల పని కార్మిక చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు కానీ నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను తెచ్చి రోజుకు 12 గంటల పని వేళలు తీసుకువచ్చే విధంగా కార్మిక చట్టాలు హక్కులను సమూలంగా నిర్వీర్యం చేసి కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కాల రాస్తున్నాయని కనీస వేతనం అమలు చేయట్లేదన్నారు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తున్నారని కార్పొరేట్ శక్తులకు రాయితీలుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు కార్మికులను కుల మత భేదాలతో విభజిస్తూ కార్మికుల ఐక్యతను దెబ్బతిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని మే 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చాయని అన్ని వర్గాల ప్రజలు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని, అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, శ్రీనివాస్ ముత్యాలు, జహీర్ అనిల్, చందు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# కుల గణన ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



రాయపర్తి, 01 మే (క్రాంతి న్యూస్ ): భారతీయ జనతా పార్టీ రాయపర్తి శాఖ ఆధ్వర్యంలో రాయపర్తి బస్టాండ్ సెంటర్లో మండల అధ్యక్షుడు అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అనిల్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన కానుంచి భారతదేశంలో కులగనన జరగలేదని కానీ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులగనన కు క్యాబినెట్లో ఆమోదం తెలపడం జరిగింది. భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు అభ్యుదయం వైపు అడుగులు వేయాలని భారతీయ జనతా పార్టీ బలంగా కోరుకుంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నే నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, మండల నాయకులు మందపురి రాజు,రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, యువమోర్చా నాయకులు బండారు దినేష్, జక్కుల సందీప్ యాదవ్, కార్యకర్తలు నరేష్, శివ నేత్ర, రాజు, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో ఎనర్జీ ఫుల్‌గా ఉండాలంటే రోజూ ఈ నీళ్లు తాగాల్సిందే



హెల్త్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ):వేసవిలో అధిక వేడి వల్ల శరీరం అలసటకు గురవుతుంది. శరీరం చల్లగా ఉండాలి అంటే కొన్ని సహజమైన మార్గాలు చాలా ఉపయోగపడతాయి. అలా ఉపయోగపడే వాటిల్లో ఒకటి బెల్లం నీళ్లు. ఈ నీళ్లు తాగడం వల్ల శరీరానికి చల్లదనం అంది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెల్లం నీళ్లలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు బెల్లం నీళ్లు తాగితే తేలికగా ఉంటుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది. తలనొప్పులు, అలసట తగ్గిపోతాయి.

వేసవిలో బెల్లం నీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీనివల్ల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. నిగారింపు పెరుగుతుంది. స్కిన్ గ్లో కనిపిస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి.

బెల్లంలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. బెల్లం నీళ్లు తాగడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలసట లేకుండా శక్తిగా ఉంటారు. మహిళలకు ఇది చాలా ఉపయోగపడుతుంది.

వేసవిలో ఎక్కువ చెమట వల్ల శరీరంలోని నీరు పోయే అవకాశం ఉంటుంది. బెల్లం నీళ్లు తాగితే శరీరానికి మళ్లీ ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. దీనివల్ల డీహైడ్రేషన్ రాదు. వేసవిలో ఇది ముఖ్యమైన లాభం.

బెల్లం నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీర రక్షణ వ్యవస్థను బలంగా చేస్తాయి. వాతావరణ మార్పుల వల్ల వచ్చే జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి ఇన్ఫెక్షన్లు దూరంగా ఉంటాయి. రోజూ తాగితే శరీరం తేలికగా ఉంటుంది.

వేసవిలో చాలా మందికి హీట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. బెల్లం నీళ్లు తాగడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. ఇది వడదెబ్బ నుంచి కాపాడుతుంది. తల తిరుగుడు, నీరసం లాంటి సమస్యలు రాకుండా చూస్తుంది.

బెల్లం నీళ్లు లివర్‌ను శుభ్రంగా ఉంచుతాయి. బ్లడ్ ప్యూరిఫికేషన్ ప్రక్రియ సహజంగానే జరుగుతుంది. దీని వలన కాలేయ సంబంధిత సమస్యలు తక్కువవుతాయి. శరీరంలో ఉండే హానికర పదార్థాలు బయటకు పోతాయి.

బెల్లం నీళ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. వేసవిలో తిన్న ఆహారం జీర్ణం కావడం కాస్త కష్టంగా ఉంటుంది. అప్పుడు బెల్లం నీళ్లు తాగితే కడుపు బాగా పని చేస్తుంది. ఉబ్బసం తగ్గుతుంది. గట్ ఆరోగ్యం మెరుగవుతుంది.

వేసవిలో తేలికగా అలసిపోవడం సాధారణం. బెల్లం నీళ్లు తాగడం వల్ల శరీరానికి ఎనర్జీ లభిస్తుంది. బలహీనత, నీరసం ఉండదు. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజూవారీ జీవితంలో శక్తివంతంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

## ఉప్పు ఎక్కువగా తింటే మీ ప్రాణానికే ప్రమాదం.. ఎందుకో తెలుసా..?

హెల్త్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ): ప్రతిరోజూ తినే ఆహారంలో ఉప్పు అవసరం. కానీ దాన్ని అధికంగా తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుంది. కొంతమంది పదార్థాల రుచి కోసం ఎక్కువ ఉప్పు వాడతారు. ఇది ఆరోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతుంది. ఉప్పు ఎక్కువ తినడం వల్ల బీపీ పెరుగుతుంది అనే విషయం చాలా మందికి తెలుసు. ఇది ప్రారంభ సమస్య మాత్రమే.. దీని వల్ల గుండెకు బాగా ఒత్తిడి పెరుగుతుంది. శరీరంలో రక్తప్రసరణ క్రమం తప్పుతుంది. బీపీ పెరిగినప్పుడు గుండెపై ఒత్తిడి అధికంగా ఉంటుంది. దీని వల్ల గుండె నెమ్మదిగా బలహీనపడుతుంది. కొంతమందికి గుండె జబ్బులు రావచ్చు. గుండె పేస్ సరిగా పనిచేయకపోవచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే దీని వల్ల స్ట్రోక్ ప్రమాదం కూడా ఉంటుంది.

ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే కిడ్నీలపై ప్రభావం పడుతుంది. ఎందుకంటే కిడ్నీలు ఫిల్టర్ చేసే పని ఎక్కువ అవుతుంది. దీని వల్ల కిడ్నీ వేగంగా అలసిపోతుంది. చివరికి కిడ్నీ పనితీరు తగ్గిపోతుంది. దీని ప్రభావం తీవ్రమవుతుంది..

శరీరంలో ఉప్పు స్థాయి అదుపులో లేకపోతే మెదడుపై ప్రభావం పడుతుంది. మెదడు క్రమంగా మందగిస్తుంది. ఆలోచన శక్తి తగ్గిపోతుంది. నిద్రలేమి సమస్య వస్తుంది. అలసట కూడా అధికమవుతుంది.

ఉప్పు ఎక్కువగా తినడం వల్ల ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం తక్కువవుతుంది. దీని కారణంగా బోలు ఎముకల వ్యాధి వచ్చే అవకాశం ఉంది. ఎముకలు సులభంగా విరిగే ప్రమాదం కూడా ఉంటుంది.

శరీరంలో ఉప్పు మోతాదు ఎక్కువగా ఉండటం వల్ల కడుపు ఉబ్బినట్లు అనిపిస్తుంది. ఆహారం



పేగులలో సరిగ్గా జీర్ణం కాకపోవచ్చు. ఇది గ్యాస్ సమస్యకు దారి తీస్తుంది.

ఉప్పు శరీరంలో నీటిని నిలుపుతుంది. దీంతో చేతులు, కాళ్లు, ముఖం వాపుతో బాధపడతాయి. ఇది రోజురోజుకూ పెరిగితే సౌకర్యంగా ఉండదు. పని చేయడంలో కూడా ఇబ్బంది కలుగుతుంది.

ఇప్పటికే నీరు తక్కువ తాగే వాళ్లకు ఉప్పు ఎక్కువ తినడం వల్ల శరీరం ఇంకాస్త నీటిని కోల్పోతుంది. ఈ పరిస్థితిని డీహైడ్రేషన్ అంటారు. దీనివల్ల నోటిలో పొడిబారడం, చర్మం పొడిబారడం మొదలవుతాయి. దీనికి తగిన నీరు తీసుకోవడం తప్పనిసరి.ఉప్పు తీసుకోవడాన్ని నియంత్రించాలి. రోజుకు అవసరమైనంత మాత్రమే వాడాలి. బయట దొరికే అధిక ఉప్పు ఉన్న స్నాక్స్, ప్యాకెట్ల ఫుడ్ తగ్గించాలి. ఇంట్లో తాజా పదార్థాలతో తక్కువ ఉప్పుతో వండిన ఆహారం తీసుకోవాలి. బీపీ ఉన్నవాళ్లు ఉప్పు పూర్తిగా తగ్గించాలి. ఈ చిన్న అలవాట్లు జీవితంలో పెద్ద మార్పులు తీసుకురాగలవు.

# చికెన్ అతిగా తినే వారికి పేగు క్యాన్సర్ ముప్పు

హెల్త్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ):ముక్క లేనిదే ముద్ద దిగదు. ఈ డైలాగ్ చాలా మంది చెబుతూనే ఉంటారు. నాన్ వెజ్ అంటే వాళ్లకి అంత ఇష్టం మరి. వారానికి ఐదారు రోజులు చికెన్ తినే వాళ్లు కూడా ఉంటారు. కేవలం చికెన్ అనే కాదు. మటన్, ఫిష్ కూడా తింటారు. నిజానికి ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు కూరగాయలతో పాటు మాంసం కూడా తినాలని డాక్టర్లు సూచిస్తారు. వీటిలో ప్రొటీన్స్ ఎక్కువ. పైగా ఎన్ని రకాలుగా అంటే అన్ని రకాలుగా వండుకుని తినొచ్చు. రెస్టారెంట్ల్, హోటల్స్ లోనూ ఎన్నో చికెన్ వెరైటీలు దొరుకుతున్నాయి. సీజన్ తో సంబంధం లేకుండా ఎప్పుడైనా దొరుకుతుంది.

ఇదంతా బాగానే ఉంది. కానీ..రుచిగా ఉందని, చాలా హెల్తీ అని ఎలా పడితే అలా తినేస్తే మాత్రం ముప్పు తప్పదని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ఓ వారంలో ఎన్ని సార్లు చికెన్ తింటున్నారు. ఎంత తింటున్నారు అనే దాన్ని బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని వెల్లడించింది అమెరికాకి చెందిన రిపోర్ట్. న్యూట్రియెంట్స్ అనే జర్నల్ లో ఈ స్టడీ పబ్లిష్ అయింది. ఎంత ఆరోగ్యకరమైనదైనా కూడా అతిగా చికెన్ లాగించేస్తూ పోతే అనారోగ్యాలకు దారి తీస్తుందని ఈ అధ్యయనం తేల్చి చెప్పింది.

### క్యాన్సర్ ముప్పు

చికెన్ లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. ఈ మాంసం తినడం వల్ల బలం వస్తుంది. పిల్లలకు కూడా పెట్టొచ్చని వైద్యులు సలహా ఇస్తుంటారు. విటమిన్ బి12, కొలైన్ పుష్కలంగా ఉంటాయి. ఇది పిల్లల్లో నరాల వ్యవస్థను మెరుగు పరుస్తాయి. ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ అతిగా తింటే మాత్రం ఇబ్బందులు తప్పవని చెబుతోంది ఈ అధ్యయనం. వారానికి 300 గ్రాములకు మించి చికెన్ తింటే గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదముందని హెచ్చరించింది. అయితే..ఈ సమస్య మహిళల్లో కన్నా పురుషుల్లోనే ఎక్కువగా ఉండే అవకాశముంది. అందుకే వీలైనంత వరకూ చికెన్ వాడకాన్ని తగ్గించాలని ఈ రిపోర్ట్ సూచించింది.

### ఆయుష్షు తగ్గే అవకాశం

ఇప్పుడు చెప్పినట్టుగా వారానికి 300 గ్రాముల కన్నా ఎక్కువ చికెన్ తింటే క్యాన్సర్ రావడంతో పాటు ఆయుర్దాయం కూడా తగ్గిపోయే ప్రమాదముంది. సుమారు 5 వేల మందిపై రీసెర్చ్ చేసి మరీ ఈ విషయాన్ని వెల్లడించారు. మాంసం ఎక్కువగా తీసుకుంటున్న వారిలో పెద్ద పేగు క్యాన్సర్ వచ్చిన వాళ్లున్నారు. దీంతో పాటు పాంక్రియాటిక్ సమస్యలు, లివర్ జబ్బులు, కడుపు నొప్పి, రెక్టల్ క్యాన్సర్ లాంటి వాటినీ గుర్తించారు. ఇలా పరిమితికి మించి మాంసం తింటున్న వాళ్లలో సుమారు 27 శాతం మంది ఏదో ఓ జబ్బుతో ఇబ్బంది పడుతున్నారు. వీళ్లలో పురుషులే ఎక్కువగా ఉన్నారు. వారానికి 200 గ్రాముల చికెన్ తిన్న వాళ్లలోనూ గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ క్యాన్సర్ వచ్చిన వాళ్లున్నారు. ఈ లెక్కలన్నీ చెప్పేది ఒకటే. మాంసాన్ని మితంగా తీసుకోవాలి. ఎంత రుచిగా ఉన్నా సరే నోరు కట్టేసుకోక తప్పదు.



### ఎంత తింటే సేఫ్


చికెన్ తినడం వల్ల ఇవన్నీ వస్తాయని చెప్పడం లేదు. అతిగా తినడం వల్లే సమస్యలొస్తాయి. అయితే..మితంగా తీసుకుంటే ఇదే ఆరోగ్యాన్నీ ఇస్తుంది. వారానికి రెండు లేదా మూడు రోజులు మాత్రమే మాంసం తీసుకోవాలి. మొత్తం మీద వారానికి 100 గ్రాముల వరకూ తింటే ఎలాంటి ముప్పు ఉండదని ఈ అధ్యయనం తేల్చి చెప్పింది. రోజూ కాకుండా గ్యాప్ ఇస్తూ వారానికి రెండు మూడు సార్లు తినడం వల్ల ఇబ్బంది ఉండదు. అలా కాకుండా రోజూ తినడం వల్ల ఇప్పుడు చెప్పుకున్న సమస్యలన్నీ వస్తాయి. చికెన్ కి బదులుగా ప్రొటీన్ ఉండే మిగతా కూరగాయలు, పండ్లు తింటూ ఉండాలి. అప్పుడు డైట్ బ్యాలెన్స్ అవుతుంది. క్యాన్సర్ వచ్చే ముప్పు కూడా తగ్గుతుంది.

### ప్రాసెస్డ్ మీట్ తోనూ ఇబ్బందులే

బయట హోటల్స్, రెస్టారెంట్స్ లో తినడం చాలా మందికి ఇప్పుడో అలవాటు అయిపోయింది. వీకెండ్, హాలిడేస్ ఇలా ఎప్పుడు టైమ్ దొరికినా అందరితో కలిసి బయటకు వెళ్లి తింటున్నారు. అయితే..అక్కడ ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినడం వల్ల సమస్యలు ఇంకా పెరుగుతున్నాయి. రెడ్ మీట్ తినడం కూడా క్రమంగా తగ్గించాలి. చికెన్ విషయానికొస్తే..స్కిన్ లెస్, బోన్ లెస్ చికెన్ బ్రెస్ట్ మాంసం దాదాపు 174 గ్రాముల వరకూ ఉంటుంది. అయితే.. ఇందులో 85 గ్రాములకు మించి ఎక్కువగా తినకూడదు..

### ఇలా తగ్గించండి

చికెన్ తినడాన్ని ఒకేసారి తగ్గించడం కుదరకపోవచ్చు. అయితే క్రమంగా దీన్ని అలవాటు చేసుకోవాలి. డైట్ లో ప్రొటీన్ ఉండాలని మాత్రమే తింటున్నారంటే మాత్రం వాటికి ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. వీటికి బదులుగా బీన్స్, బఠాణి తినొచ్చు. వీటిలనూ ప్రొటీన్ అధికంగా ఉంటుంది. వీటితో పాటు వెజ్ సలాడ్స్ తీసుకున్నా మంచిదే. నట్స్ తప్పనిసరిగా తింటే శరీరానికి కావాల్సిన ప్రొటీన్ అందుతుంది.



క్రాంతి KR TV

శుక్రవారం 02 మే 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## గాయంతో ఐపీఎల్‌కు మ్యాక్స్‌వెల్ దూరం

స్పోర్ట్స్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ):పంజాబ్ కింగ్స్‌కు ఓ చేదువార్త. ఆస్ట్రేలియన్ ఆల్‌రౌండరైన గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. చేతి వేలు విరిగిన కారణంగా అతడు ఐపీఎల్‌లో మిగతా మ్యాచ్‌లు ఆడలేడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మునుపటి మ్యాచ్‌లో మాక్స్‌వెల్ ఇబ్బంది పడ్డాడు. ప్రాక్టీస్ సెషన్‌లో గాయం కావడమే దీనికి కారణం. ఆ మ్యాచ్‌లో అతడు కేవలం 7 పరుగులకే ఔటయ్యాడు. ఈ సీజన్‌లో మ్యాక్స్‌వెల్ పెద్దగా ఫామ్‌లో కూడా లేడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో అతడి స్థానంలో సూర్యాన్ష్ షెడ్జ్ వచ్చాడు. ఈ పోరులో పంజాబ్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది.



'దురదృష్టవశాత్తు, మాక్స్‌వెల్ వేలు విరిగింది. ముందు అది చిన్న గాయమే అనుకున్నాం. తర్వాత అది పెద్ద సమస్యే అని తెలిసింది. స్కానింగ్‌లో వేలు విరిగినట్లు తేలింది' అని మార్కస్ స్టొయినిస్ అన్నాడు. మ్యాక్స్‌వెల్ స్థానాన్ని భర్తీ చేసేందుకు సరైన ఎంపిక కోసం చూస్తున్నామని పంజాబ్ కింగ్స్ హెడ్‌కోచ్ రికీ పాంటింగ్ వివరించాడు.

## వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ టోర్నీ..
## ఫైనల్ వేదికను ప్రకటించిన ఐసీసీ..!

స్పోర్ట్స్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ): వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్గు రువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొంటాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచులు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి. టోర్నమెంట్‌లోని జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహా ఎనిమిది జట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహించనున్నారు. ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని.. ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియా–ఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచుల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. ఇదిలా ఉండగా.. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరఫున బరిలోకి దిగింది. హీథర్ నైట్ స్థానంలో మహిళల ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. తొమ్మిది సంవత్సరాలు జట్టు కెప్టెన్‌గా కొనసాగింది.




## 4100లో జాతీయ రికార్డు



స్పోర్ట్స్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ):ఇండియా ఓపెన్ రిలే పోటీల్లో గుర్విందర్ సింగ్, అనిమేశ్, మణికంఠ, అమ్లాన్‌ల కూడిన పురుషుల జట్టు 4×100 రిలేలో జాతీయ రికార్డును సృష్టించింది. 38.69 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేసిన ఈ చతుష్టయం.. 15 ఏళ్ల జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. 2010 కామన్వెల్త్ క్రీడల సందర్భంగా రెహమతుల్లా, సురేశ్, షమీర్, ఖురేషీలతో కూడిన జట్టు రికార్డు (38.89) నెలకొల్పింది. మహిళల 4×100 మీటర్ల విభాగంలో తెలుగమ్మాయి, 'లక్ష్య' అథ్లెట్ నిత్య గంధే, శర్వాణి, అభినయ, స్నేహలతో కూడిన బృందం విజేతగా నిలిచింది. 44.12 సెకన్లలో రేసు పూర్తి చేసింది. ఈ జట్టు ఎన్‌సీఓఈ త్రివేండ్రంకు ప్రాతినిధ్యం వహించింది. ఇటీవల ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్‌లో నిత్య రెండు స్వర్ణాలు నెగ్గిన సంగతి తెలిసిందే.

## అత్యుత్తమంగా బౌలింగ్ చేయడానికి ప్రయత్నించా: చాహల్

స్పోర్ట్స్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ , పంజాబ్ కింగ్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. చాహల్ హ్యాట్రిక్ సాధించి ఈ విజయంలో ప్రముఖ పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో తాను రాణించడానికి కారణం ఏంటో అతడు వివరించాడు. పేస్ బౌలర్లు సంధించిన స్లో బంతులను గమనించిన తర్వాత తన లైన్‌లో మార్పులు చేసుకున్నట్లు అతడు తెలిపాడు. ఈ మ్యాచ్‌లో 19వ ఓవర్లో రెండో బంతికి చాహల్ మొదట ఎంఎస్ ధోనీని (11) పెవిలియన్ బాట పట్టించాడు. తర్వాత నాలుగో బంతికి దీపక్ హుడా (2), అయిదో బంతికి అన్షుల్ కాంబోజ్ (0), ఆరో బంతికి నూర్ అహ్మద్ (0)ను ఔట్ చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఈ సీజన్‌లో ఏ బౌలర్‌కైనా ఇదే తొలి హ్యాట్రిక్. మొత్తంగా చాహల్‌కిది రెండోది కావడం విశేషం.



'పేసర్లు తమ కోటా పూర్తి చేసుకున్న తర్వాత నాకు 19 లేదా 20వ ఓవర్ బౌలింగ్ చేయడానికి అవకాశం వస్తుందని భావించా. దానికి అనుగుణంగా నన్ను నేను సిద్ధం చేసుకున్నా. పేసర్లు వేసిన స్లో బంతులను గమనించా. అవి పిచ్‌ను తాకిన తర్వాత బ్యాట్ మీదకు సరిగా రావడం లేదు. నెమ్మదిగా ఆగి వస్తున్నాయి. ఆ బంతులను పరిశీలించిన తర్వాత నేను ఏ లైన్‌లో బౌలింగ్ చేయాలో ఓ అంచనాకు వచ్చా. ముందైతే నేను హ్యాట్రిక్ గురించి ఆలోచించలేదు. బౌలింగ్‌లో నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించా' అని చాహల్ మ్యాచ్ అనంతరం తన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో ఐపీఎల్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో మాట్లాడాడు.

'క్రీజులో మహీభాయ్ ఉన్నాడని నాకు తెలుసు. మరో ఎండ్‌లో శివమ్ దూబే ఉన్నాడు. నేను ఎలా అయినా సరే.. నా ఓవర్లో వికెట్ సాధించాలని అనుకున్నా. వాళ్లు నా బౌలింగ్‌లో సిక్స్‌లు కొడతారా అని ఆలోచించలేదు. నేను అత్యుత్తమంగా బౌలింగ్ చేయాలని మాత్రమే చూశా' అని వివరించాడు.

## వందలకొద్దీ పరుగులు కాదు బ్రదర్..
## ట్రోఫీ గెలవడమే ముఖ్యం..!

స్పోర్ట్స్ న్యూస్ ,01 మే (క్రాంతి న్యూస్ ): : ఐపీఎల్ 18వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ సంచలన ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. రెండు వారాల క్రితం 8వ స్థానంలో ఉన్న ముంబై.. వరుసగా ఐదు విజయాలతో టాప్ -4లో చోటు సంపాదించింది. గతంలో ఐదుసార్లు ట్రోఫీని ఒడిసిపట్టిన ముంబై జట్టు ఈ దఫా కూడా ఛాంపియన్‌గా నిలిచే అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఈ నేపథ్యంలోనే రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌లో ట్రోఫీ గెలవకుండా వందల కొద్దీ పరుగులు సాధించడం వల్ల ప్రయోజయం ఉండదని హిట్‌మ్యాన్ అన్నాడు.



ఐపీఎల్‌లో అందరూ ఒక బ్యాటర్ ఎన్ని పరుగులు సాధించాడు అనేదే చూస్తారు. రికార్డులు బద్దలు కొట్టే ఆటగాళ్లను పొగడ్తల్లో ముంచెత్తుతారు. అయితే.. ఇవన్నీ తనకు ఏమాత్రం నచ్చవు అంటున్నాడు ముంబై మాజీ సారథి రోహిత్. 'నా దృష్టిలో 600 నుంచి 700లకు పైగా రన్స్ చేయడం గొప్ప కాదు. ట్రోఫీ గెలవడం ప్రధానం. ఇన్నేసి పరుగులు చేసినా ఛాంపియన్ అనిపించుకోకుంటే అవన్నీ బూడిదలో పోసిన పన్నీరేగా' అని హిట్‌మ్యాన్ వెల్లడించాడు. అంతేకాదు మిగతా బ్యాటర్ల మాదిరిగా తన లక్ష్యం పరుగులు చేయడం కాదని చెప్పేశాడీ డాషింగ్ బ్యాటర్.

'ఒక సీజన్‌లో ఇన్ని రన్స్ చేయాలి అని టార్గెట్ పెట్టుకోను. నిజం చెప్పాలంటే అలాంటివి నాకు ఏమాత్రం ఇష్టముండవు. నాకు మ్యాచ్‌లు గెలవడమే ముఖ్యం. మైదానంలోకి దిగిన ప్రతిసారి అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్నా. 2019 వన్డే వరల్డ్ కప్ సమయంలోనే నేను సెంచరీలతో చెలరేగాను. కానీ, అనూహ్యంగా సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయాం. అప్పుడే నాకు రన్స్ ముఖ్యం కాదు మ్యాచ్‌లు గెలవడం ప్రధానమని అర్థమైంది' అని రోహిత్ వివరించాడు. ఫుల్‌షాట్లకు కేరాఫ్ అయిన రోహిత్ ఏప్రిల్ 30న 38వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసింది.

సినిమా న్యూస్

epaper.krtvnews.com



## పూజాహెగ్డే యాక్టింగ్‌పై కామెంట్స్..: మ్యూజిక్ డైరెక్టర్ ఏమన్నారంటే

సూర్య , పూజాహెగ్డే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'రెట్రో' . కార్తీక్ సుబ్బరాజు దర్శకుడు. గురువారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే కార్తిక్ సుబ్బరాజు, చిత్ర సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ అభిమానులతో కలిసి సినిమా వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా ఓ విలేకరి.. "పూజాహెగ్డే యాక్ట్ చేస్తే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానిపై మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించాడు. దీనిపై సంతోష్ నారాయణన్ స్పందిస్తూ.. అది కేవలం వారి ఊహ మాత్రమేనని అందులో ఎలాంటి నిజం లేదని అన్నారు. తమ చిత్రానికి వస్తోన్న రెస్పాన్స్ చూస్తుంటే సంతోషంగా ఉందని కార్తీక్ సుబ్బరాజు తెలిపారు. తమ చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. తమ చిత్రానికి సంతోష్ నారాయణన్ అందించిన సంగీతం ఒక బలమైందని పేర్కొన్నారు.

దర్శకుడిగా కార్తిక్ సుబ్బరాజుకు కోలీవుడ్‌లో మంచి పేరు ఉంది. 'పిజ్జా', 'జిగర్తాండ', 'పేట' వంటి చిత్రాలను ఆయన తెరకెక్కించారు. తొలిసారి ఆయన సూర్యతో కలిసి వర్క్ చేసిన చిత్రమే 'రెట్రో'. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ఇది సిద్ధమైంది. లవ్.. లాఫ్టర్.. వార్.. ధర్మం.. వంటి విభాగాల్లో ఈ కథను ప్రేక్షకులకు అందించారు. ఇందులో పూజాహెగ్డే రుక్మిణి పాత్రలో నటించారు. అయితే ఈ సినిమాలో భాగం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఆమె తాజాగా ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ఈ పాత్రలో భాగం కావడాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకున్నానని అన్నారు.

'మూగముడి' అనే కోలీవుడ్ చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు పూజాహెగ్డే. సుమారు 13 ఏళ్ల కెరీర్‌లో దక్షిణాదితోపాటు హిందీ చిత్రాల్లోనూ ఆమె యాక్ట్ చేశారు. కెరీర్ ఆరంభించింది తమిళంలోనే అయినప్పటికీ ఇప్పటివరకూ అక్కడ ఆమె చేసింది మూడు చిత్రాలు మాత్రమే. 2022లో విడుదలైన 'బీస్ట్'పై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ చివరకు నిరాశే మిగిలింది. మరోవైపు, ఇటీవల ఆమె నటించిన చిత్రాలు వరుస పరాజయాలు అందుకున్నాయి. ప్రస్తుతం ఆమె చేతిలో 'కూలీ' (స్పెషల్ సాంగ్ అని టాక్), 'జన నాయగన్', 'కాంచన 4' వంటి తమిళ చిత్రాలు ఉన్నాయి

## 'హిట్ 4' హీరో అతడేనా.. అతిథి పాత్రలో మెరిసిన స్టార్ హీరో



'హిట్' యూనివర్స్‌లో భాగంగా విడుదలైన తాజా చిత్రం 'హిట్ 3' . నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించారు. ఇందులో కోలీవుడ్ నటుడు కార్తి అతిథి పాత్రలో నటించారంటూ ఎంతోకాలం నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. గురువారం 'హిట్ 3' విడుదల కావడంతో ఆయా వార్తలకు క్లారిటీ లభించింది. కొంతకాలంగా జరుగుతోన్న ప్రచారాన్ని నిజం చేస్తూ సినిమా క్లైమాక్స్‌లో కార్తి కనిపించారు. రత్నవేల్ పాండియన్ అనే పోలీస్ అధికారిగా ఆయన స్క్రీన్‌పై కనిపించి ప్రేక్షకులను మెప్పించారు. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అంటూ శ్రీ గురజాడ అప్పారావు చెప్పిన కవిత్వాన్ని తన స్టైల్‌లో చెబుతూ ఆయన ఎంట్రీ ఇచ్చారు. కార్తి ఎంట్రీకి సంబంధించిన వీడియోలను సోషల్‌మీడియాలో షేర్ చేసిన నెటిజన్లు.. అదిరిందంటూ కామెంట్స్ పెడుతున్నారు.

## 1960 నాటి తెలంగాణ కథ 'భోగి'



1960ల నాటి ఉత్తర తెలంగాణ నేపథ్య కథాంశంతో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రానికి 'భోగి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. సంపత్‌నంది దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. బుధవారం నుంచి షూటింగ్ మొదలుపెడుతున్నట్లు చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. విధి, పోరాటం, మార్పు అంటూ దర్శకుడు కథను నరేట్ చేస్తుండగా..హీరో శర్వానంద్ ఆయన మాటల్ని ఆసక్తిగా వింటూ ఓ యుద్ధం, సంఘర్షణతో కూడిన ప్రపంచాన్ని ఊహిస్తుంటాడు. తిరుగుబాటుదారుడి వీరోచిత పోరాటమే ఈ చిత్ర ఇతివృత్తమని అర్థమవుతున్నది. 'ప్రతి రక్తపు చుక్కకు ఓ కారణం ఉంటుంది. ప్రతి పండగకు ఓ ప్రయోజనం ఉంటుంది' అని దర్శకుడు సంపత్‌నంది ఈ వీడియోపై వ్యాఖ్యానించారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో జరిగే కథాంశమిదని, అప్పటి కాలమాన పరిస్థితులకు అద్దంపట్టేలా అద్భుతమైన సెట్స్‌కు రూపకల్పన చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, ఆర్ట్: కిరణ్ కుమార్ మన్నె, రచన-దర్శకత్వం: సంపత్‌నంది.

## ఇలాంటి రోజు వస్తుందని ముందే భయపడ్డా: తాప్సీ



సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గిందనే కారణంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని మిషా కుటుంబసభ్యులు వెల్లడించారు. దీంతో మిషా మృతి వార్త అంతటా తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని ఉద్దేశించి బాలీవుడ్ నటి తాప్సీ పన్ను స్పందించారు. ఇలాంటి ఒక రోజు వస్తుందని తాను ముందే భయపడ్డానని అన్నారు.

"ప్రస్తుతం సోషల్‌మీడియాపై ప్రతిఒక్కరికి ఉన్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు వస్తుందని నేను ఎప్పుడో భయపడ్డా. జీవితాన్ని మనం ప్రేమించడం కంటే ఫాలోవర్స్ సంఖ్యకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామని.. చుట్టూ ఉన్నవారు చూపించే నిజమైన ప్రేమ కంటే ఆన్‌లైన్ ప్రేమకే మొగ్గు చూపుతామని భయపడ్డా. అదేవిధంగా మనం కష్టపడి ఎన్నో ఏళ్లపాటు చదువుకున్న డిగ్రీలను లైకులు, కామెంట్స్ అధిగమిస్తాయని ఊహించా. ఈరోజు ఇలాంటి ఘటనను చూడటం నిజంగా బాధాకరం. నా హృదయం ముక్కలైంది" అని తాప్సీ పోస్ట్ పెట్టారు.

మిషా అగర్వాల్ (24) ఏప్రిల్ 24న మృతి చెందింది. ఆమె మరణ వార్తను ఇన్‌స్టా వేదికగా కుటుంబసభ్యులు వెల్లడించారు. 'లా' చదువుకున్న ఆమె కెరీర్‌లో స్థిరపడాలని ఎన్నో కలలు కందని చెప్పారు. "లాయర్ కావాలనుకున్న మిషా.. ఒక దశలో ఇన్‌స్టాగ్రామ్‌పై ఆసక్తి పెంచుకుంది. రీల్స్, పోస్టులతో ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. ఫాలోవర్స్ సంఖ్యను ఒక మిలియన్‌కు చేర్చుకోవాలని కలల కంది. ఇటీవల కాలంలో  తన ఫాలోవర్స్ క్రమంగా తగ్గుతూ వచ్చారు. ఆ విషయాన్ని తాను జీర్ణించుకోలేకపోయింది. కెరీర్ పరంగా దృష్టిసారించలేకపోయింది. ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకుంది" అని కుటుంబసభ్యులు ప్రకటన విడుదల చేశారు.

## ఆ విషయాల్లో.. అమితాబ్, కమల్ హాసన్ నాకు స్ఫూర్తి: చిరంజీవి



తనలో స్ఫూర్తినింపిన భారతీయ సినీ నటులపై ప్రముఖ నటుడు చిరంజీవి  ప్రశంసలు కురిపించారు. ఒక్కో విషయంలో ఒక్కొక్కరు ఇన్‌స్పైర్ చేశారని తెలిపారు. ముంబయి వేదికగా జరిగిన 'వేవ్స్' లో ఆయన మాట్లాడారు. తన సినీ ప్రయాణాన్నీ గుర్తుచేసుకున్నారు. "బాల్యంలో నేను డ్యాన్స్ చేసి కుటుంబం, స్నేహితులను అలరించేవాడిని. అలా నటనపై మొదలైన ఆసక్తి నన్ను చెన్నై వెళ్లేలా చేసింది. నేను అడుగుపెట్టే సమయానికి ఇండస్ట్రీలో ఎంతోమంది లెజండరీ యాక్టర్స్ ఉన్నారు. ' ఇప్పటికే పలువురు సూపర్‌స్టార్స్ ఉన్నారు కదా. ఇంకా అదనంగా నేనేం చేయగలను?అని అనుకునేవాడిని. ఎలాగైనా అందరి దృష్టిని ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నా. 1977లో నటనలో శిక్షణ పొందా. మేకప్ లేకుండా సహజంగా నటించాలని మిథున్ చక్రవర్తి నుంచి నేర్చుకున్నా. స్టంట్స్ విషయంలో అమితాబ్ బచ్చన్, డ్యాన్స్ విషయంలో నా సీనియర్ కమల్ హాసన్ నాకు స్ఫూర్తిగా నిలిచారు. వారి సినిమాలు చూస్తూ, నటన పరిశీలిస్తూ నన్ను నేను మలుచుకున్నా" అని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్). గురువారం అట్టహాసంగా ప్రారంభమైన ఈ వేడుక నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. వేవ్స్ అడ్వైజరీ బోర్డులో చిరంజీవి తదితరులు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే. రజనీకాంత్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ఆమిర్‌ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా అనుమతిస్తారా? జాన్వీ



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు నటి జాన్వీకపూర్ . సమాజంలో జరుగుతోన్న విషయాలపై తన అభిప్రాయాన్ని తెలుపుతుంటారు. తాజాగా జైపుర్‌లో జరిగిన ఓ యాక్సిడెంట్‌పై జాన్వీ సీరియస్ పోస్ట్ పెట్టారు. ఓ మహిళ మద్యం మత్తులో కారు నడుపుతూ బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. దీనిపై జాన్వీ స్పందిస్తూ మద్యం కారణంగా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తంచేశారు. "ఇలాంటి నిర్లక్ష్యపు ప్రవర్తనను ఎవరైనా అనుమతిస్తారా?. మద్యం తాగి వాహనం నడపడం వల్ల చుట్టూ ఉన్న వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేయడం సరైనది అని ఎవరైనా అనుకుంటారా?. ఈ యాక్సిడెంట్ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. మద్యం కారణంగా జరిగే ప్రమాదాల్లో ఎంతోమంది జీవితాలను కోల్పోతున్నారు. మరెంతోమంది గాయాలపాలవుతున్నారు. చట్టాలను మనం ఎందుకు గౌరవించడం లేదు. కనీస అవగాహన లేకుండా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్నాం" అని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం జాన్వీకపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మరికొన్ని రోజుల్లో 'పరమ్ సుందరి'గా  తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. భాషతో సంబంధం లేకుండా అగ్రతారల సరసన వరుస అవకాశాలతో జోరు మీదున్న ఈ భామ.. తమిళంలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆమె ఖాతాలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' , 'సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి' తదితర చిత్రాలు ఉన్నాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com